RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 92 | బుధవారం 5 ఆగస్టు 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00




## సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్
# ఇంటర్నెట్

- ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి కనెక్టివిటీ కల్పించాలి
- ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం
- ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి
- ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ
- 'ఇంటింటికీ ఇంటర్నెట్' మరింత వేగవంతం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

2లో





సీఎం, త్రిషపై అనుచిత వ్యాఖ్యలు..

## ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్..

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, హీరోయిన్ త్రిషపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రతిపక్ష డీఎంకే పార్టీ నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్ అయ్యారు. మంగళవారం తంజావూర్ పోలీసులు చెన్నై, నీలాంగరైలోని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వ్యానులో ఉదయనిధిని తంజావూర్ తరలిస్తున్నట్లు సమాచారం.

2



కామన్‌వెల్త్ క్రీడలకు

## ఆతిథ్యమిచ్చేందుకు హర్యానాకు ఛాన్స్ ఇవ్వాలి: కాంగ్రెస్ ఎంపీ

కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని హర్యానాకు ఇవ్వాలని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు కాంప్లెక్స్ ముందు నిరసనకు దిగారు. ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని అయినా ఇవ్వాలని కోరారు. భారత క్రీడావిజయాల్లో హర్యానా పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కాబట్టి, 2030లో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశం తమకు దక్కాలని చెప్పారు.

2



రాజీనామా చేస్తానంటే..

## వెంటనే ఓకే చేస్తా.. అసంతృప్తులపై కర్ణాటక సీఎం వ్యాఖ్య

ఇటీవల కర్ణాటక కేబినెట్ విస్తరణ నేపథ్యంలో మంత్రిగా అవకాశం దక్కని అనేక మంది ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంతో సీఎం డీకే శివకుమార్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవకాశాలు వచ్చే వరకూ సహనంతో ఉండాలని హితవు పలికారు. ఎవరైనా రాజీనామా చేస్తానంటే నిమిషాల్లో ఒకే చేస్తానని కూడా తేల్చి చెప్పారు. తాజా కేబినెట్ విస్తరణలో 20 మంది ఎమ్మెల్యేలకు అవకాశం దక్కిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకు సీఎం డీకే తన కేబినెట్‌ను విస్తరించారు.కేబినెట్‌లో చోటు దక్కక అసంతృప్తితో ఉన్న వారిని ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'రిజైన్ చేస్తానన్న వారంతా రాజకీయాలు చేస్తున్నట్టే. రాజీనామా చేస్తాననే వారిని ఎవ్వరూ ఆపలేరు.

2

లోక్‌సభలో కొనసాగిన విపక్షాల

## ఆందోళన.. రెండు బిల్లులకు ఆమోదం



2

నీట్ పేపర్ లీకేజీ అంశం, రామాలయ విరాళాల చోరీ ఘటనలు లోక్‌సభను ఇవాళ కూడా స్తంభింపజేశాయి. సభ సజావుగా సాగనివ్వాలని స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యులను కోరగా.. వారు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. నినాదాలతో సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. అయితే.. ఈ ఆందోళనల నడుమే కేంద్రం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ట్యాక్సేషన్ ఇతర చట్టాల సవరణ బిల్లు, అప్రప్రియేషన్ బిల్లు-2026ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు.

2



## విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ నాశనం చేస్తున్నారు: ఎంపీ అర్వింద్

ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అన్నారు.

హరీశ్ రావు క్షుద్ర పూజలు

## చేస్తున్నారు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.



2

## ఇజ్రాయెల్‌కున్న గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరు: బెంజమిన్ నెతన్యాహు

2





2

మత్స్యకారుల సంక్షేమానికి పూర్తి

## ప్రాధాన్యం: మంత్రి వాకిటి శ్రీహరి

మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు. మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, చర్చించారు.

# సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ఇంటర్నెట్

**ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి కనెక్టివిటీ కల్పించాలి**

**ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం**

**ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలి**

**ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ**

**'ఇంటింటికీ ఇంటర్నెట్' మరింత వేగవంతం**

**ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్ణీత గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్వాన్ (ఎ-రాజౌరాచీ) నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపుదిద్దుకుంటున్న ఫ్యూచర్ సిటీకి అత్యాధునిక టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీధర్ బాబు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'ఇంటింటికీ ఇంటర్నెట్' కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి గ్రామీణ ప్రాంతాల వరకు నాణ్యమైన బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గడువులోగా లక్ష్యాలను పూర్తి చేసి తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ కనెక్టివిటీ కలిగిన రాష్ట్రంగా తీర్చిది ద్దాలన్నారు. ఇందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

## లోక్‌సభలో కొనసాగిన విపక్షాల ఆందోళన.. రెండు బిల్లులకు ఆమోదం

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

నీట్ పేపర్ లీకేజీ అంశం, రామాలయ విరాళాల చోరీ ఘటనలు లోక్‌సభను ఇవాళ కూడా స్తంభింపజేశాయి. సభ సజావుగా సాగనివ్వాలని స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యులను కోరగా.. వారు ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. నినాదాలతో సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. అయితే.. ఈ ఆందోళనల నడుమే కేంద్రం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. ట్యాక్సేషన్ ఇతర చట్టాల సవరణ బిల్లు, అప్రప్రియేషన్ బిల్లు-2026ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశపెట్టారు. దీంతో వెంటనే సభలో చర్చకు రాగా.. విపక్ష సభ్యులు ఇరు బిల్లులనూ వ్యతిరేకిస్తూ గందరగోళం సృష్టించారు. కానీ.. చివరకు మూజువాణి ఓటుతో రెండు బిల్లులూ ఆమోదం పొందాయి. ఆ తర్వాత సభను రేపటికి వాయిదా వేశారు స్పీకర్.కాగా.. నేటితో పార్లమెంట్ సమావేశాలు 12వ రోజుకు చేరుకోగా.. సభ ప్రారంభంలోనే విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో సభాపతి సభను తొలుత మధ్యాహ్నం 12:00 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2:00 గంటలకు వాయిదా పడింది. అయితే.. ఈ సారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ప్రశ్నోత్తరాల సమయం జరగకపోవడం గమనార్హం.

## సీఎం, త్రిషపై అనుచిత వ్యాఖ్యలు.. ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్..

ఇంటర్‌నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, హీరోయిన్ త్రిషపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ప్రతిపక్ష డీఎంకే పార్టీ నేత ఉదయనిధి స్టాలిన్ అరెస్ట్ అయ్యారు. మంగళవారం తంజావూర్ పోలీసులు చెన్నై, నీలాంగరైలోని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. వ్యానులో ఉదయనిధిని తంజావూర్ తరలిస్తున్నట్లు సమాచారం.

**నిరసన సభలో కామెంట్లు..**

సోమవారం తంజావూరులో జరిగిన కావేరి జలాల నిరసన సభలో ఉదయనిధి స్టాలిన్ ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి విజయ్‌పై విమర్శలు గుప్పించారు. ఆ సమయంలో కొందరు డీఎంకే కార్యకర్తలు ఒక్కసారిగా 'త్రిష.. త్రిష' అని నినాదాలు చేశారు. దానికి ఉదయనిధి స్టాలిన్ నవ్వుతూ.. హీరోయిన్ త్రిష, సీఎం విజయ్‌లను ఉద్దేశించి అనుచితమైన డబుల్ మీనింగ్ కామెంట్లు చేశారు.ఉదయనిధి స్టాలిన్ కామెంట్లపై టీవీకే పార్టీ మహిళా విభాగం తంజావూర్ ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో తంజావూర్ పోలీసుల బృందం చెన్నై చేరుకుంది. మంగళవారం ఉదయం స్థానిక పోలీసుల సాయంతో చెన్నై, నీలాంగరైలోని నివాసం వద్ద తంజావూర్ పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను అరెస్ట్ చేశారు.

## కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చేందుకు హర్యానాకు ఛాన్స్ ఇవ్వాలి: కాంగ్రెస్ ఎంపీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని హర్యానాకు ఇవ్వాలని రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు కాంప్లెక్స్ ముందు నిరసనకు దిగారు. ఇతర రాష్ట్రాలతో కలిసి సంయుక్తంగా ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని అయినా ఇవ్వాలని కోరారు. భారత క్రీడావిజయాల్లో హర్యానా పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కాబట్టి, 2030లో జరగనున్న కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశం తమకు దక్కాలని చెప్పారు.ఈ నిరసనల్లో కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడాతో పాటు ఎంపీలు జైప్రకాశ్, వరుణ్ ముల్లానా, సత్‌పాల్ బ్రహ్మచారి, కర్మవీర్ బౌద్ధ కూడా పాల్గొన్నారు. హర్యానా మెడల్స్ తెస్తుంటే గుజరాత్‌లో క్రీడలు నిర్వహించడమేమిటని వారు ప్రశ్నించారు. క్రీడల వేదికపై కేంద్రం మరోసారి పునరాలోచించాలని కోరారు. హర్యానా హక్కులు సాధించుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. హర్యానా జనాభా తక్కువైనప్పటికీ అంతర్జాతీయ క్రీడా ఈవెంట్స్‌లో అత్యధిక మెడల్స్ సాధిస్తున్న రాష్ట్రంగా నిలుస్తోందని అన్నారు. క్రీడారంగంలో యావత్ దేశంలో హర్యానా ముందుందని గుర్తు చేశారు. 2030 కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశం కోసం భారత్ ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు కావాల్సిన మౌలిక వసతులు హర్యానాలో ఉన్నాయని రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు చెబుతున్నారు.

## రాజీనామా చేస్తానంటే.. వెంటనే ఓకే చేస్తా.. అసంతృప్తులపై కర్ణాటక సీఎం వ్యాఖ్య

ఇంటర్నెట్ డెస్క్:

ఇటీవల కర్ణాటక కేబినెట్ విస్తరణ నేపథ్యంలో మంత్రిగా అవకాశం దక్కని అనేక మంది ఎమ్మెల్యేలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేపథ్యంతో సీఎం డీకే శివకుమార్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అవకాశాలు వచ్చే వరకూ సహనంతో ఉండాలని హితవు పలికారు. ఎవరైనా రాజీనామా చేస్తానంటే నిమిషాల్లో ఒకే చేస్తానని కూడా తేల్చి చెప్పారు. తాజా కేబినెట్ విస్తరణలో 20 మంది ఎమ్మెల్యేలకు అవకాశం దక్కిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన రెండు నెలలకు సీఎం డీకే తన కేబినెట్‌ను విస్తరించారు.కేబినెట్‌లో చోటు దక్కక అసంతృప్తితో ఉన్న వారిని ఉద్దేశించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'రిజైన్ చేస్తానన్న వారంతా రాజకీయాలు చేస్తున్నట్టే. రాజీనామా చేస్తాననే వారిని ఎవ్వరూ ఆపలేరు. కానీ వారికి ఒక పార్టీ కావాలి. పార్టీలో భవిష్యత్తు కావాలి. అలాంటివి ఇచ్చేది తమ పార్టీ ఒక్కటే. ధరమ్ సింగ్ సమయంలో నేను రాజీనామా చేసుండొచ్చు. ఆ తరువాత కూడా అలాంటి పరిస్థితులు వచ్చాయి. సిద్ధరామయ్య సమయంలో కూడా ఈ పరిస్థితి ఉంది. ఆ సమయాల్లో నేను ఓర్పుతో ఉండలేదా? వీరేంద్ర పాటిల్ హయాంలో బంగారప్పకు అవకాశం దక్కలేదు. ఖర్గే సాబ్‌కు అవకాశం రాలేదు. ఒకసమయంలో ధరమ్ సింగ్‌కు ఛాన్స్ రాలేదు. వారిలో కొందరు ఆ తరువాత సీఎంలు కాలేదా? ఇలాంటి సమయాల్లో ఓర్పుతో ఉండాలి. పార్టీ మనకు చాలా ముఖ్యం' అని అన్నారు. ఇక అసంతృప్తి ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిని పార్టీ సీనియర్ లీడర్లకు సీఎం అప్పగించారు.

## ఇజ్రాయెల్‌కున్న గొప్ప స్నేహితుల్లో మోదీ ఒకరు: బెంజమిన్ నెతన్యాహు

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. తనకున్న అత్యంత సన్నిహిత మిత్రుల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ ఒకరు అని, భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.ప్రపంచ వేదికపై ఇజ్రాయెల్‌కు బలమైన మద్దతు అందిస్తున్న దేశాల్లో భారత్ కీలకమైనదని నెతన్యాహు చెప్పారు. ఇజ్రాయెల్ ఒంటరిగా ఉందనే ప్రచారం వాస్తవం కాదని నెతన్యాహు స్పష్టం చేశారు. భారత్‌తో పాటు పలు దేశాలతో ఇజ్రాయెల్ దౌత్య, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో సహకారం పెరుగుతోందని చెప్పారు. ఇక, భారత్‌లో ఇజ్రాయెల్‌కు లభిస్తున్న ఆదరణ ఎంతో విలువైనదని ఆయన అన్నారు. భారత్-ఇజ్రాయెల్ మధ్య రక్షణ, వ్యవసాయం, సాంకేతికత, సైబర్ భద్రత, ఆవిష్కరణలు వంటి అనేక రంగాల్లో ఇప్పటికే బలమైన భాగస్వామ్యం కొనసాగుతోంది ఇటీవలి కాలంలో ఇరు దేశాల నాయకుల మధ్య సన్నిహిత సంబంధాలు మరింత బలపడటంతో వ్యూహాత్మక సహకారం కూడా వేగంగా విస్తరిస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని మోదీ, ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లి పలు కీలక ఒప్పందాలు చేసుకున్న సంగతి తెలిసిందే.

## హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారు: టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

హైదరాబాద్:

బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందుకు తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అరుంధతి సినిమా తరహాలో ఆయన పూజలు నిర్వహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఈ ఏడాది మార్చి 2న తమిళనాడులోని తిరుచ్చికి, జూన్ 1న కర్ణాటకలోని శివమొగ్గకు వెళ్లారని.. ఆ తేదీల్లో ఆయన ఎక్కడ ఉన్నారో ప్రజలకు వివరించాలని మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు.తిరుపతికి వెళ్లినప్పుడు మీడియాతో మాట్లాడిన హరీశ్ రావు.. అఘోరీ ఆలయానికి వెళ్లిన విషయాన్ని ఎందుకు గోప్యంగా ఉంచారని టీపీసీసీ చీఫ్ ప్రశ్నించారు. తెలంగాణలో వర్షాలు పడకూడదని, కరువు రావాలని కోరుకుంటూ ఆయన క్షుద్ర పూజలు చేశారని మహేశ్ గౌడ్ ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం దేవుడిని ప్రార్థించడం సహజమని.. కానీ మాజీ మంత్రి మాత్రం ప్రజలకు కీడు జరగాలని పూజలు చేశారని విమర్శించారు. తన రాజకీయ స్వార్థం కోసమే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ ఆరోపణలపై నిజాలు బయటపెట్టినందుకే అద్దంకి దయాకర్, సామ రామ్మోహన్‌లకు లీగల్ నోటీసులు పంపించారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. అయితే లీగల్ నోటీసులకు తాము భయపడబోమని స్పష్టం చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా అఘోరాలతో క్షుద్ర పూజలు చేశారనే ప్రచారం గతంలో జరిగిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ చెప్పారు. ఇప్పుడు హరీశ్ రావుపై వస్తున్న ఆరోపణలతో కేసీఆర్ పూజలు కూడా నిజమేనని అనిపిస్తోందన్నారు. యాదగిరిగుట్టకు వెళ్లి పొర్లు దండాలు పెట్టి మరీ ఏం చేశారో ప్రజలకు హరీశ్ రావు చెప్పాలని ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. గతంలో మంత్రాలు, తంత్రాల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన ఘటనలు ఉన్నాయని, దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇలాంటి ఆచారాలను బలంగా నమ్ముతారని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు. కాగా, టీపీసీసీ చీఫ్ ఆరోపణలపై హరీశ్ రావు, బీఆర్ఎస్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాలి.

## విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ నాశనం చేస్తున్నారు: ఎంపీ అర్వింద్

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు. ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బాధితుడికి న్యాయం చేయాలని డాక్టర్ బరిగెల శివ విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రాంతానికి చెందిన మురికిపూడి వీరరాజు (బాబాయ్) అనే వ్యక్తి, కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ తన వద్ద నుంచి పలుమార్లు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా డబ్బులు తీసుకున్నారని కాపుల శ్రీనివాస్ (చిన్న యేసు) అనే వ్యక్తిపై ఆరోపణలు చేశారు.సుమారు 20 సంవత్సరాలుగా పుల్కాలు, చపాతీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వీరరాజు బాబాయ్ ప్రస్తుతం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్ ఓ చైర్మన్, నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించి పూర్తి వివరాలను తెలుసుకున్నారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ, సంబంధిత డీఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు.దీనికి స్పందించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీ కేసును చట్టపరంగా పరిశీలించి, వాస్తవాల ఆధారంగా బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ హామీపై డాక్టర్ బరిగెల శివ సంతోషం వ్యక్తం చేస్తూ, బాధితుడికి న్యాయం జరిగేలా స్పందించిన జిల్లా ఎస్పీ, డీఎస్పీకి అభినందనలు తెలిపారు. అలాగే చట్టం ముందు ప్రతి ఒక్కరూ సమానమేనని, పూర్తి స్థాయి విచారణ అనంతరం నిజానిజాలు వెలుగులోకి వచ్చి బాధితుడికి న్యాయం జరగాలని ఆకాంక్షించారు.



# పేదల విద్యా వెలుగుగా నిలిచిన ప్రజానాయకుడు వేముల వీరేశం



నల్లగొండ ఆగష్టు 4 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):

ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానాయకుడు ఎమ్మెల్యే వేముల వీరేశం. రాజకీయాలను కేవలం పదవిగా కాకుండా ప్రజాసేవకు ఒక వేదికగా భావిస్తూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ఆంగ్ల విద్య అందించాలనే సంకల్పంతో ఉద్దీపన పాఠశాలను స్థాపించిన ఆయన, కేవలం ఒక్క రూపాయి ఫీజుతోనే వందలాది మంది విద్యార్థులకు విద్యావకాశం కల్పించడం ద్వారా తన సేవా భావాన్ని చాటుకున్నారు. విద్య ప్రతి పేద బిడ్డ హక్కు అనే ఆలోచనతో ముందుకు సాగుతూ, ఫీజుల భారాన్ని తగ్గించడమే కాకుండా విద్యార్థుల రవాణా సౌకర్యాలకు కూడా సహాయం అందిస్తూ వారిని ఉన్నత విద్య వైపు ప్రోత్సహిస్తున్నారు.రాజకీయాల్లోకి రాకమునుపే ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా వేముల వీరేశం నిలిచారు. పేదలు, బలహీన వర్గాలు, విద్యార్థులు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన అందిస్తున్న సేవలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి. ప్రజల ఆనందమే తన ఆనందంగా భావిస్తూ, సమాజ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న అరుదైన వ్యక్తిత్వం వేముల వీరేశం సొంతం. సేవ, సంకల్పం, సానుభూతి, ప్రజల పట్ల నిబద్ధత కలిగిన నాయకుడిగా ఆయన ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. పేద పిల్లల భవిష్యత్తుకు విద్యా వెలుగులు అందిస్తూ, సమాజంలో మార్పు కోసం కృషి చేస్తున్న ఆయన సేవా కార్యక్రమాలు ప్రజా నాయకత్వానికి ఒక మంచి ఉదాహరణగా నిలుస్తున్నాయి.

# మతం మారితే కులం మారదు"

**దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి.**

**దళిత క్రైస్తవుల హక్కుల పరిరక్షణ పార్లమెంట్ సమావేశలలో జరగాలి.**

**రాజ్యాంగ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం కృషిక చేయాలి.**


**జిల్లా దళిత కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్.**

దివి :04-08-2026 నాడు వరంగల్ నగరంలోని పోచమ్మ సెంటర్లో ఈర్ల కుమార్ అధ్యక్షతన నిర్వహించిన దళిత క్రైస్తవ శాంతియుత మహా దీక్ష కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధ్యక్షులు చిలువేరు శ్రీనివాస్ గారు హాజరై ఇట్టి శాంతియుత మహా దీక్షలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు



మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం అధ్యక్షులు పేర్కొన్నారు. దళిత క్రైస్తవుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక సమానత్వం, మతం మరియు కులానికి సంబంధించిన అంశాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం లో పొందుపర్చిన ఆర్టికల్ 25,26,27,28 లో ప్రతి పౌరుడికి స్వచ్ఛ, సమానత్వం, సమాన హక్కులు కల్పించిందని, కులం, మతం, భాష, జాతి అనే భేదాలకు అతీతంగా ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం ప్రతి అణగారిన వర్గానికి అందాలని వారు అన్నారు. పార్లమెంటు సమావేశాలలో దళిత క్రైస్తవులకు ప్రత్యేక హోదా కల్పిస్తూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదాను కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. దళిత క్రైస్తవుల సమస్యలు కేవలం ఒక మతానికి సంబంధించినవి కావని, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి, సమాన అవకాశాలు, విద్య, ఉపాధి, సంక్షేమం వంటి అంశాలకు సంబంధించినవని వివరించారు. సమాజంలో వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, "మతం మారితే కులం మారదు" అనే భావనను ప్రస్తావించారు. సామాజిక వాస్తవాలు, చారిత్రక పరిస్థితులు మరియు అణచివేతల ప్రభావం అనేక కుటుంబాల జీవితాల్లో కొనసాగుతున్నాయని, అందువల్ల వెనుకబడిన వర్గాల సమస్యలను రాజ్యాంగ స్ఫూర్తితో పరిశీలించాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ అంశాలపై తుది నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వాలు మరియు న్యాయవ్యవస్థ పరిధిలో ఉండే విషయమని కూడా పేర్కొన్నారు.భారత రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలు ప్రతి పౌరుడికి వర్తిస్తాయని, చట్టం ముందు అందరూ సమానులేనని ఆయన గుర్తు చేశారు. సామాజిక న్యాయం అనేది ఏ ఒక్క వర్గానికో పరిమితం కాకుండా, అవసరమైన ప్రతి పౌరునికి అందేలా పాలన సాగాలని అన్నారు.దళిత క్రైస్తవుల విద్యాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు ప్రోత్సాహక పథకాలు, మహిళల సాధికారత, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకిక విలువలకు కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బలహీన వర్గాల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారు.దళిత క్రైస్తవుల సమస్యలపై ప్రభుత్వం అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమస్యలను చర్చించి, శాంతియుత మార్గంలో పరిష్కారాలు కనుగొనడం ద్వారానే సమాజంలో ఐక్యత బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ సమావేశంలో క్రైస్తవ ట్రై సిటీ అధ్యక్షులు సరిగమల దీన్ దయాల్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దుపాకి సంతోష్ కుమార్ ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల సంపత్, వరంగల్ జిల్లా ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు పోలేపాక సుమన్, దళిత సంఘాల నాయకులు దాసారపు సారయ్య వల్లెం సుధాకర్, బిరు ప్రసాద్, అంకేశ్వర్ రాజు, దుపాకి నరేష్, జన్ను శ్యామ్ సుందర్ జన్ను నర్సయ్య, గొర్రె కరుణాకర్ అయిత అశోక్, కళ్యాణ్ అరవింద్ దళిత క్రైస్తవ సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.














## నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను






మీ
శ్రేయోభిలాషి
గోళ్ళ రమేష్ అన్వేషనేత్రం
ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్
చిన్న పత్రికల రాష్ట్ర ఊపా అధ్యక్షులు










RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# జంతర్ మంతర్ సామాజిక పాఠాలు



పద్దెనిమిదవ శతాబ్దంలో సైన్స్ పాఠాలు చెప్పిన జంతర్ మంతర్ ఇపుడు సామాజిక పాఠాలు చెప్తున్నది. అధికారపక్షానికి, ప్రతిపక్షాలకు రాజకీయ పాఠాలు కూడా. జంతర్ మంతర్ ఆందోళన ప్రస్తుత దశ ముగియవచ్చు. అయినా పాఠాలు కొనసాగుతున్నాయి. ఇది పరిశీలకులకు తోస్తున్న మాట మాత్రమే కాదు. కాక్రోచ్ జనతా పార్టీ పేరిట సరికొత్త చైతన్యాలు చూపిన యువతరం, తమ ఉద్యమం ఇంతటితో ముగియలేదని, భవిష్యత్తులోకి చాలా దూరం ప్రయాణించవలసి ఉన్నదని, ప్రయాణించగలమని, ప్రస్తుతానికి ఇది ఒక మజిలీ మాత్రమేనని స్వయంగా పదే పదే ప్రకటిస్తున్నారు. ూశ్రీంశీ =ఝుఎ - ప్రజారోగ్య చట్టానికి పదును పెట్టాలి ూఎజవతీఅంవఎవత్ ప్రధానంగా విద్యారంగ సమస్యలతో ఆరంభించిన కాక్రోచ్ యువతరం, అందుకు మాత్రమే పరిమితం కాకుండా అనేక ఇతర సామాజిక అంశాలను కూడా ప్రస్తావిస్తుండటం గమనార్హమైన విషయం. ఇటువంటి ధోరణి కొంతవరకు వామపక్ష విద్యార్థి సంఘాలలో ఉండటం తెలిసిందే కాగా, అటువంటి మొగ్గ ఏమీ ప్రకటిత రూపంలో లేని ఒక సరికొత్త వేదిక నాయకత్వాన కనిపించటం ఒకటైతే, అసలు మొత్తం విద్యార్థి లోకానికి, యువజన లోకానికి వ్యాపించి కనిపించటం గమనించదగ విశేషం. వారు ఒకవైపు విద్యా వ్యవస్థను, మరొక వైపు రాజకీయ వ్యవస్థను కూడా ప్రశ్నించటం గమనించదగ్గది. ూశ్రీంశీ =ఝుఎ - పరిణతి చూపితేనే పాలకులకు గౌరవం కాక్రోచ్ తక్షణ ఆందోళనకు ప్రేరణ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన అవమానకర వ్యాఖ్యలన్నది తెలిసిందే. అదే కాక్రోచ్‌ను తమ పేరుగా తీసుకున్న యువకులు వెంటనే లేవనెత్తిన ప్రశ్నలను చూడండి. బొద్దింకలు మురికినుంచి పుట్టుకు వచ్చే అనారోగ్యకరమైన కీటకాలన్నది నిజమేగాని, మన వ్యవస్థ మురికిగా తయారు కావటం వల్లనే ఇది జరుగుతున్నది. మరి ఈ మురికి వ్యవస్థకు బాధ్యత ఎవరికి? బొద్దింకలదా లేక ఆ మురికి వ్యవస్థను సృష్టించిన వారిదా? తన వ్యాఖ్యలు పట్ల నిరసన రావటంతో ప్రధాన న్యాయమూర్తి వివరణ ఇవ్వ బూనారుగాని అది చెల్లుబాటు కాలేదు. ఎందుకంటే తను నకిలీ లా డిగ్రీల వారిని ఉద్దేశించి ఆ వ్యాఖ్య చేసిన మాట నిజమే అయినా, ఈ దేశపు యువతరం ఎటువంటి వ్యవస్థలో, ఎటువంటి జీవిత పరిస్థితుల కారణంగా, ఇటువంటి మార్గాలను అనుసరించవలసిన విధిలేని స్థితి ఏర్పడుతున్నది? ఈ మార్గాన్ని అనుసరించ వలసి రావటం సరైనదని కాదు. అందువల్ల తాత్కాలికంగా వారికి, వ్యవస్థకు కొంత హాని కలుగుతుందన్నది నిర్వివాదాంశం. అదే సమయంలో కార్యకారణ సంబంధం అనే దానిని విస్మరించి, ఈ మురికి వ్యవస్థకు బలి అవుతున్న వారిని తమ మార్గమే సరైనది కాదని కోర్టులు నిందించటం సరైనదవుతుందా? అందువల్ల సమస్య పరిష్కారమవుతుందా? సమస్యను పరిష్కరించవలసింది కోర్టులని యువతరం ఏమీ అనటం లేదు. కాని కోర్టు వ్యాఖ్యను ఆధారంగా తీసుకుని వ్యవస్థను ప్రశ్నిస్తున్నారు. పార్టీలను, ప్రభుత్వాలను సవాలు చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వాన్నే కాదు. అన్ని పార్టీలనూ. ఎందుకంటే పరీక్షలు, విద్య ఈ విధంగా ఉండటానికి అందరూ బాధ్యులే. అందరూ ఏవో ఒక దశలో కేంద్రంలోనో, రాష్ట్రాలలోనో పరిపాలించిన వారే, పరిపాలిస్తున్నవారే. ఇదే ఆందోళన సందర్భంగా యువతరం, అసలు మన దేశంలో విద్యారంగం మొదటి నుంచి ఎట్లా ఉంది? మన కళ్లముందే అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలలో ఏవిధంగా అమలవుతున్నది? ఇక్కడ మెరుగైన విద్య ఖరీదుగా మారి కొన్ని వర్గాలకు అందుబాటులో ఉండగా, తక్కిన విస్తృతమైన వర్గాలు ఇన్ని దశాబ్దాలు గడిచినా ఎందుకు వెనుకబడి ఉన్నాయి? ప్రభుత్వ పాఠశాలలు అధ్వానంగా మారుతుండటానికి బాధ్యులెవరు? అని ప్రశ్నిస్తూ ఇదంతా మారాలంటున్నారు. ఆసక్తికరంగా ఆ స్థితిని వారు దేశంలోని పేదరికానికి, ధనికపేద తారతమ్యాలకు, ప్రభుత్వాల విధానాలవల్ల కొందరు సూపర్ రిచ్‌గా మారుతుండటానికి ముడిబెట్టి చర్చిస్తున్నారు. ఈ ప్రశ్నలన్నీ తక్షణ సందర్భంలో కేంద్రంలోని అధికార పక్షానికి సంబంధించిన అయినా, అన్ని పార్టీలకూ వేయటం కనిపించింది. ఇవన్నీ చదువులతో ఆరంభించి దేశంలోని పేదరికం వరకు మొత్తం వ్యవస్థతో నిమిత్తంగల సామాజిక ప్రశ్నలు, పాఠాలు అవుతున్నాయి. ఇది అన్ని పార్టీలూ గుర్తెరగాలి. అట్లాగాక, ఈ యువతరం వెల్లువ తమకు రాజకీయంగా ఉపయోగపడగలదని భావించి అందుకోసం ప్రయత్నించినట్లయితే అది, రేపు తమకు కూడా ఎదురు తిరగగలదు. ఈ మాట కేవలం ఊహాగానం కాదు. ఆందోళన సాగిన రోజులలో వేలాదిగా వెలువడిన సోషల్ మీడియా పోస్టులలో నాయకులుగాని, సాధారణ విద్యార్థులు గాని చేసిన వ్యాఖ్యలు తగినన్ని గమనించిన వారు ఈ మాట గుర్తించే ఉంటారు. కాక్రోచ్‌లు చేసింది నీట్‌కు సంబంధించిన నిరసన మాత్రమే కాదు. వారు అనేక ఇతర అంశాలను కూడా అదే క్రమంలో రగిలించారు. ఉదాహరణకు ఒకటి గమనించండి. అభిజిత్ దీప్కే మొదటి రోజున జంతర్ మంతర్‌కు చేరినపుడే ఎత్తిచూపిన విషయాలలో ఒకటి, ఎంత కాలం హిందూ ముస్లిం, ఇండియా పాకిస్థాన్ ప్రచారాలతో యువతరాన్ని భ్రమపెడతారని. అది చాలా సాహసంతో కూడిన మాట. అటువంటి ప్రచారాలు యువతకు చేసిన మేలేమిటి? రాజకీయాల కోసం ఉపయోగపడటం తప్పు? అన్నవి ఆయన ప్రశ్నలు. బిజెపి ప్రచారాల ఉద్దేశం రహస్యం కాదు. కాని ఈ ప్రశ్నలు లేవనెత్తటానికి ప్రతిపక్షాలు సైతం భయపడుతూ వచ్చాయ. ఒకవైపు ఈ నినాదాల ప్రభావంతో ప్రజలలో, యువతలో మతతత్వ ధోరణి పెరుగుతున్నందున ఆ నినాదాలను ప్రశ్నించినట్లయితే తమకు హిందువుల ఓట్లు పోవచ్చునన్నది.

## ఎగుమతిదారులకు ప్రోత్సాహకాలు..!

### యుఎస్ టారిఫ్‌ల వేళ కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ :**

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా విధించిన టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కేంద్రం కసరత్తు చేస్తోంది. ట్రంప్ టారిఫ్‌లతో ఎగుమతిదారుల్లో తీవ్ర ఆందోళనలు నెలకొన్న విషయం తెలిసిందే.



ఈ నేపథ్యంలోనే భారత ఎగుమతిదారులకు మద్దతునిచ్చేలా ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టనుందని రిపోర్టులు వస్తోన్నాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తోందనే అక్కసుతో భారత్‌పై ట్రంప్ 50 శాతం టారిఫ్‌లను విధించిన విషయం తెలిసిందే. ఈ అధిక టారిఫ్‌ల వల్ల వస్త్రాలు, జౌళి ఉత్పత్తులు, ఆభరణాలు, రత్నాలు, వ్యవసాయ, మత్స్య సంబంధిత ఉత్పత్తుల ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతోన్న నేపథ్యంలో కేంద్రం ప్రోత్సాహక చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా చిన్న ఎగుమతిదారులు ఎదు ర్కొంటున్న ద్రవ్య పరిమితులను పరిష్కరించాలని కేంద్రం యోచన. అదే విధంగా కంపెనీలపై నిర్వహణ భారం తగ్గించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా ఎగుమతులకు సంబంధించిన రంగాల్లో ఉద్యోగ భద్రతను కల్పించడం, ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను అన్వేషణకు మద్దతునిచ్చేలా కేంద్రం ప్రణాళికలు రూపొందిస్తోందని సమాచారం. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25 మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా దాదాపు 20 శాతంగా ఉంది.

## ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్‌బ్యాంక్ వాటా తగ్గింపు

2.15 శాతం వాటా విక్రయం

బెంగళూరు : ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్‌లో జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ 2.15 శాతం వాటాలను విక్రయించింది. దీంతో సాఫ్ట్‌బ్యాంక్ తన హోల్డింగ్ వాటాను 17.83 శాతం నుంచి 15.68 శాతానికి కుదించుకుందని ఓలా ఎలక్ట్రిక్ గురువారం రెగ్యులేటరీ సంస్థలకు సమాచారం ఇచ్చింది. జూలై 15 నుండి సెప్టెంబర్ 2 మధ్య జరిగిన వరుస విక్రయాల్లో ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్‌లోని కొన్ని ఈక్విటీ షేర్లను విక్రయించిందని పేర్కొంది. 2025 జూన్ 30 నాటికి ఓలా ఎలక్ట్రిక్‌లో సాఫ్ట్ బ్యాంక్ 17.83 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఇది 78.65 కోట్ల ఈక్విటీ షేర్లలో 17.83 శాతం వాటాకు సమానం. మార్కెట్ల ముగింపునకు కొద్ది సేపు ముందు ఓలా ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు ఓలా ఎలక్ట్రిక్ షేర్లు 7 శాతం పతనమై రూ.64.49 వద్ద ముగిశాయి. 350సిసి లోపు ఇంజన్ సామర్థ్యం కలిగిన ద్విచక్ర వాహనాలపై జిఎస్‌టిని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడం ఓలా ఎలక్ట్రిక్ షేర్లపై ఒత్తిడిని పెంచింది.

# కంపెనీలు జిఎస్‌టి ఫలాలను బదిలీ చేయాలి

## ప్రతీ రూపాయి వినియోగదారుడికి చేరాలి వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్

**న్యూఢిల్లీ :**

జిఎస్‌టి కౌన్సిల్ తగ్గించిన పన్ను రేట్లను కంపెనీలు వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఆదా అయిన ప్రతీ రూపాయిని వినియోగదారులకు అందించాలన్నారు. అదే విధంగా దేశీయ ఉత్పత్తులకు ఎక్కువ ప్రచారం కల్పించాలని సూచించారు. భారతీయుల కష్టార్జితంతో ఇక్కడి భూమిలో పండిన ఉత్పత్తులకు మద్దతును అందించాలన్నారు. స్వదేశీ ఉత్పత్తులు దేశంలోని ప్రతీ మూలకు చేరినప్పుడు అవి ఆర్థిక విలువతో పాటు దేశ స్వావలంబనను సూచిస్తాయన్నారు. జిఎస్‌టి శ్లాబులను 5, 18 శ్లాబులకు పరిమితం చేస్తూ బుధవారం జిఎస్‌టి కౌన్సిల్ తీర్మాణం చేసిన విషయం తెలిసిందే. కొత్త పన్ను రేట్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలోనే మంత్రి పియూష్ గోయల్ తగ్గిన రేట్లను వినియోగదారులకు బదిలీ చేయాలని కంపెనీలకు, విక్రేతలకు సూచించారు.

## రుణాల విస్తరణకు డిమాండ్ : ఎస్‌బిఐ ఛైర్మన్

జిఎస్‌టి కౌన్సిల్ పన్ను రేట్లను 5 శాతం, 12 శాతానికి పరిమితం చేయడం పరోక్ష పన్ను సంస్కరణల్లో ఒక మైలురాయి అని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి అన్నారు. గతంలో 12 శాతం, 18 శాతం పన్ను విధించబడిన గృహోపకరణాలు ఇప్పుడు 5 శాతంలోకి వచ్చాయన్నారు. ఇది తక్కువ ఆదాయం కలిగిన వారికి ఉపశమనం అందిస్తుందన్నారు.. ఎక్కువ వినియోగ శక్తితో, డిమాండ్, రుణ విస్తరణ పెరిగి ఆర్థిక వృద్ధికి దోహదం చేయనుందని సిఎస్ శెట్టి అన్నారు. బీమా రంగం తక్కువ ప్రీమియంతో మెరుగైన రక్షణ కవరేజీ సహా బీమా వినిమయం విస్తరణకు దోహదం చేయనుందన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జిడిపి వృద్ధికి సానుకూల ప్రభావం చూపుతుందన్నారు.

## నిర్మాణ వ్యయం తగ్గనుంది : అన్‌రాక్

కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టిలో మార్పులు చేస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా రియల్ ఎస్టేట్‌కు ఊతం లభించనుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. నిర్మాణ రంగంలోని పలు వస్తువుల ధరలకు సంబంధించిన శ్లాబులను మార్చడం ద్వారా ముడి సరుకుల వ్యయం తగ్గనుందని అన్‌రాక్ గ్రూప్ ఛైర్మన్ అనుజ్ పూరి పేర్కొన్నారు. సిమెంట్‌పై పన్నులు తగ్గడం ద్వారా నిర్మాణ వ్యయం 3-5 శాతం వరకు తగ్గనుందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# ప్రభావం చూపని జిఎస్‌టి శ్లాబుల తగ్గింపు

**ముంబయి :**

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) శ్లాబుల తగ్గింపు మార్కెట్లలో ఉత్సాహాన్ని నింపలేకపోతోంది. ఆర్థిక వ్యవస్థలో ఉన్న బలహీనతలు, అమెరికా టారిఫ్‌ల భయాలు ఇప్పటికీ ఇన్వెస్టర్లను వెంటాడుతున్నాయి. జిఎస్‌టి శ్లాబులను 5, 12 శాతాలకు తగ్గించడం ద్వారా మార్కెట్లు పరుగులు పెడతాయని ప్రభుత్వ వర్గాలు ఊహించినప్పటికీ.. ఆచరణలో భిన్నంగా ట్రేడింగ్ అవుతోన్నాయి. గురువారం, శుక్రవారం సెషన్‌లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారకం విలువ రోజు రోజుకు పడిపోతూ చరిత్రలోనే ఎప్పుడూ లేని కనిష్ట స్థాయి 88.27కు దిగజారింది. విదేశీ సంస్థాగత పెట్టుబడులు తరలిపోవడంతో వారాంతం సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు మిశ్రమంగా నమోదయ్యాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 7.25 శాతం తగ్గి 80,710.76 వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 7 పాయింట్లు పెరిగి 24,641 వద్ద నమోదయ్యింది. ఇంతక్రితం సెషన్‌లోనూ సెన్సెక్స్ 150 పాయింట్ల ర్యాలీతో సరిపెట్టుకుంది. వారాంతం సెషన్‌లో బిఎస్‌ఇలో మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి, రిలయన్స్ ఇండిస్ట్రీస్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ఉండగా.. ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ షేర్లు అధికంగా నష్టపోయాయి. నిఫ్టీలో మిడ్ క్యాప్ 0.20 శాతం, స్మాల్ క్యాప్ 0.19 శాతం చొప్పున పెరిగాయి. ఆటో రంగం 1.125 శాతం, లోహ రంగం 0.68 శాతం, మీడియా 0.59 శాతం చొప్పున పెరగ్గా.. ఐటి రంగం ఏకంగా 1.44 శాతం నష్టపోయింది. ఇదే బాటలో ఎఫ్‌ఎంసిజి 1.42 శాతం, రియాల్టీ 1.16 శాతం చొప్పున ప్రతికూలతను ఎదుర్కొన్నాయి.



# స్వాగతం... సుస్వాగతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి! తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారికి




అమెరికాలో జరిగిన ప్రతిష్టాత్మక తెలుగు మహాసభల్లో పాల్గొని, ప్రవాస తెలుగు ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, తెలంగాణ గౌరవాన్ని అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పి స్వదేశానికి తిరిగి వస్తున్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారికి హృదయపూర్వక స్వాగతం... సుస్వాగతం!

"ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠను చాటిన మీ ప్రయాణం స్ఫూర్తిదాయకం... మీకు ఘన స్వాగతం!"

స్వాగతం... సుస్వాగతం
గుడిపాటి సైదులు బాబు
మిర్యాలగూడ

# ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**నల్గొండ, ఆగస్టు 4, 2026(అన్వేషనేత్రం),**

ఆగస్టు 7న పాఠశాలల్లో నిరసనలు, ఆగస్టు 12,13 న మండల కేంద్రాల్లో మెమోరాండంలు, 19 న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, పిఆర్సీ ప్రకటించేదాక నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు. ఆగస్టు 21 నుండి 26 వరకు రాష్ట్ర, జిల్లా బృందాల పర్యటన, జిల్లా కేంద్రాల్లో ప్రెస్ మీట్లు. ఆగస్టు 29 న ఇందిరా పార్క్ లో మహా ధర్నా. అప్పటికీ స్పందన లేకుంటే సెప్టెంబరులో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చలో అసెంబ్లీ. – యుయస్పిసి.లి ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారానికి దశలవారీ పోరాటం నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి) నిర్ణయించింది. మంగళవారం టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యుయస్పిసి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో యుయస్పిసి నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలన్నీ విద్యారంగ సమస్యలేనని, వాటి పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యా శాఖ అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు క్రమంగా మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా రంగానికి 15% నిధుల కేటాయింపు హామీని విస్మరించారని, నాణ్యమైన విద్య పేరుతో పాఠశాలల కుదింపుకు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తున్నామని ఘనంగా ప్రకటించినప్పటికీ కేవలం యుకెజి కే పరిమితం చేశారని, ప్రీప్రైమరీ తరగతులను మధ్యాహ్నం 12.00 గంటల వరకే నడపాలన్నారు కానీ ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం 4.00 వరకు ప్రీప్రైమరీ తరగతులు నడుస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలలకు పంపితే మధ్యాహ్నం 12.00 తర్వాత పసి పిల్లలను ఎవరు చూసుకుంటారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారని అన్నారు.

ప్రాథమిక విద్యకు నష్టదాయకమైన జిఓ 25 ను సవరించాలని కోరుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు టీచర్లు, 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ను నియమించాలని



డిమాండ్ చేశారు. నూతన జిల్లాలకు డిఈఓ, రెవెన్యూ డివిజన్ కు ఒక డిప్యూటీ ఇఓ, అన్ని మండలాలకు ఎంఈఓ పోస్టులు మంజూరు చేయాలని, పిఓ 2018 కి అనుగుణంగా సర్వీసు నిబంధనలు రూపొందించి పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోవడంలేదని యుయస్పిసి నాయకులు విమర్శించారు. ఆగస్టు 15 లోగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టాలని, టెట్ లో సర్వీసు వెయిటేజ్ ఇవ్వాలని, స్పెషల్ టెట్ ను సబ్జెక్టు వారీ పేపర్లతో నిర్వహించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, మెమో 57 ప్రకారం 2003 డియస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని, విద్యా శాఖ లో బిసి, గిరిజన గురుకులాల టైంటేబుల్ మార్చాలని, మోడల్ స్కూల్స్ ను, ఎయిడెడ్ స్కూల్స్ ను విద్యాశాఖలో విలీనం చేయాలని, కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని, జిఓ 317 బాధితులకు న్యాయం చేయాలని, జిఓ 190 అమలు చేయాలని, 5 వాయిదాల కరువు భత్యం (డిఎ) ను వెంటనే ప్రకటించాలని, పిఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను ప్రతినెల రూ 2000 కోట్ల చొప్పున విడుదల చేయాలని, హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుకు చొరవ తీసుకోవాలని యుయస్పిసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. పై డిమాండ్ల పరిష్కారానికి దశలవారీ పోరాటాలు నిర్వహించాలని యుయస్పిసి నిర్ణయించింది. ఆమేరకు ఆగస్టు 7న నల్ల బ్యాడ్జీలతో పాఠశాలల్లో భోజన విరామ సమయంలో నిరసనలు, ఆనాటి నుండి పిఆర్సీ ప్రకటించేదాకా ప్రతిరోజూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని యుయస్పిసి పిలుపునిచ్చింది. ఆగస్టు 12,13 తేదీల్లో మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, తహసీల్దార్లకు మెమోరాండంలు, ఆగస్టు 19 నాడు జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని, ఆగస్టు 29న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే సెప్టెంబర్ లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వేలాది మంది ఉపాధ్యాయులతో చలో అసెంబ్లీ నిర్వహిస్తామని యుయస్పిసి నాయకులు ప్రకటించారు. అన్ని సంఘాలు ఐక్య పోరాటాలకు కలిసి రావాలని, ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చావ రవి, ఎ వెంకట్(టిఎస్ యుటిఎఫ్), సిహెచ్ అనిల్ కుమార్, ఎన్ తిరుపతి(టిపిటిఎఫ్), ఎం సోమయ్య, టి లింగారెడ్డి(డిటిఎఫ్), కొమ్ము రమేష్ (బిటిఎఫ్), మేడి చరణ్ దాస్ (ఎస్సీ,ఎస్టీ టిఎఫ్), ఎస్ హరికిషన్(టిటిఎ), బి కొండయ్య (ఎంఎస్ టిఎఫ్), వై విజయ కుమార్, రవీందర్ (ఎస్సీ ఎస్టీ యుయస్) పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని సెక్రటేరియట్ లోని ఆయన చాంబర్లో కలిసి మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై చర్చించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు

సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహ గారు లివారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజ నరసింహ్మ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ సెంటర్లు పీహెచ్సీలు సిహెచ్సిలు ఏరియా ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, సిబ్బంది,సాంకేతిక పరికరాలు,కావలసిన నిధులకు సంబంధించిన వివరాలతో పాటు చేయాల్సిన అభివృద్ధి పై ఈరోజు హైదరాబాదులోని సెక్రటేరియట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్





గోపాల్ రెడ్డి గారు ఈ సమావేశంలో మునుగోడు,నాంపల్లి,పిహెచ్సిల ఆధునీకరణతోపాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం,మర్రిగూడ సిహెచ్సి ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన పోస్టుమార్టం ఎగ్జామిన్ రూమ్,, చండూరు రెవిన్యూ కేంద్రంలో వంద పడకలతో ఏరియా ఆసుపత్రి మంజురు నిర్మాణం,గట్టుపల్ పిహెచ్సికి సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన,,జాతీయ రహదారి 65 పై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ హవర్లో హైదరాబాదు తీసుకెళ్లలేకపోతున్నారని ఈలోపే చాలామంది మరణిస్తున్నారని.. చౌటుప్పల్ ప్రాంతంలో అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు,,ట్రామా కేర్ సెంటర్ తో పాటు చౌటుప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ సాంకేతిక పరికరాల కల్పన తో అభివృద్ధి చేయాలని కోరారు ప్రస్తుతం గ్రామాలలో నిర్మించే ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల బడ్జెట్ మారుతున్న పరిస్థితులు,పెరుగుతున్న ధరలు,అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సరిపోవడం లేదని సబ్ సెంటర్లతో పాటు పిహెచ్సిలు సిహెచ్సీ లు,ఏరియా ఆసుపత్రుల బడ్జెట్ పెంపు విషయం పై కూడా చర్చించారు గౌరవ ఎమ్మెల్యే గారు ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి చేయాలనీ చెప్పిన విషయాలన్నింటిని మంత్రి దామోదర రాజనర్సింహ గారు నోట్ చేసుకొని మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు వెంటనే వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారుచౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని,సెప్టెంబర్లో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు..మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి,ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్షించారు..చౌటుప్పల్లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్,ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు..నియోజకవర్గంలోని హాస్పిటళ్లు అన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి గారితో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,డాక్టర్ క్రిస్టినా,హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్



కమిషనర్,డాక్టర్ సంగీత సత్యనారాయణ,మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్,డాక్టర్ వాణి,పబ్లిక్ హెల్త్ డైరెక్టర్,డాక్టర్ రవిందర్ నాయక్,నల్గొండ జిల్లా డీఎంహెచ్,డాక్టర్ రాహుల్,డి సి హెచ్ మాతృ నాయక్,యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్,డి పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశాలు ప్రారంభం

హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు జరిగే రెండో బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ (ఏసీడబ్ల్యూజీ) సమావేశాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆగస్టు 4, 5 తేదీల్లో జరుగుతున్న ఈ సమావేశాలతో పాటు బ్రిక్స్ అసెట్ రికవరీ నిపుణుల నెట్‌వర్క్ రెండో సమావేశం కూడా నిర్వహిస్తున్నారు. ప్రారంభ సమావేశానికి భారత ప్రభుత్వ సిబ్బంది, శిక్షణ విభాగం (డీఓపీటీ) కార్యదర్శి రచనా షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతి సుస్థిర, సమ్మిళిత అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారిందన్నారు. ప్రజల కోసం వినియోగించాల్సిన నిధులు ఆసుపత్రులు, పాఠశాలలు, మౌలిక వసతుల అభివృద్ధికి దూరమై పోవడంతో పాటు ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థలపై విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని పేర్కొన్నారు.అవినీతి సమస్య నుంచి ఏ దేశమూ పూర్తిగా మినహాయింపు కాదని, అలాగే ఒక్క దేశం మాత్రమే ఈ సమస్యను పరిష్కరించలేదని రచనా షా అన్నారు. అక్రమ ఆర్థిక ప్రవాహాలను అరికట్టేందుకు, ప్రజా వనరులను పరిరక్షించేందుకు, అంతర్జాతీయ అవినీతి నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు బ్రిక్స్ దేశాలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సూచించారు.సరిహద్దులు దాటి పారిపోయే ఆర్థిక నేరస్థులను గుర్తించడం, వారిని అప్పగించుకోవడం, అక్రమంగా సంపాదించిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవడం వంటి అంశాల్లో బ్రిక్స్ దేశాల మధ్య మరింత సమర్థవంతమైన సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు. నేరస్థులు ఏ దేశాన్నీ ఆశ్రయంగా ఉపయోగించుకోకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.అవినీతి కేసుల్లో పరారీలో ఉన్న నిందితులను గుర్తించడం, అప్పగింత ప్రక్రియను వేగవంతం చేయడం కోసం రూపొందిస్తున్న బ్రిక్స్ అనధికార సహకార రిపోజిటరీ, చట్ట అమలు సంస్థల నెట్‌వర్క్‌పై జరుగుతున్న పురోగతిని ఆమె స్వాగతించారు. అలాగే బ్రిక్స్ అసెట్ రికవరీ నిపుణుల నెట్‌వర్క్ కార్యాచరణ ప్రారంభం కావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.సాంకేతికత ఆధారిత పరిపాలన అవినీతిని అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుందని రచనా షా తెలిపారు. డిజిటల్ ఐడెంటిటీ, ఈ-సేవలు, డిజిటల్ చెల్లింపులు, పారదర్శక కొనుగోలు వ్యవస్థలు, ప్రభుత్వ ఈ-మార్కెట్‌ప్లేస్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ), ఫేస్‌లెస్, పేపర్‌లెస్ పన్ను వ్యవస్థలు వంటి సంస్కరణలు అవినీతిని తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తున్నాయని వివరించారు.ఈ సమావేశాల్లో పరారీలో ఉన్న అవినీతి నిందితులను గుర్తించే వ్యవస్థ, చట్ట అమలు సంస్థల మధ్య సమన్వయం, అక్రమ ఆస్తుల స్వాధీనం, సాంకేతికత ఆధారిత నైతిక పాలన, ఫిన్‌టెక్, వర్చువల్ డిజిటల్ ఆస్తుల దుర్వినియోగం ద్వారా జరుగుతున్న మనీలాండరింగ్ వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరగనున్నాయి.సమావేశాల ప్రారంభంలో బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జె. అశోక్ కుమార్ ప్రతినిధి బృందాలకు స్వాగతం పలికారు. బ్రిక్స్ దేశాల మధ్య నిరంతర సహకారం, పరస్పర సమన్వయం ద్వారా అవినీతి నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

నా జన్మదిన సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్, యువతకు మార్గదర్శకులు, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ శ్రీ వేముల వీరేశం అన్న గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది.

ఈ సందర్భంగా వేముల వీరేశం అన్న గారు నన్ను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం నా జీవితంలో చిరస్మరణీయమైన క్షణం.



నాపై చూపిస్తున్న ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహానికి హృదయపూర్వక ధన్యవాదాలు అన్నా. మీ ఆశీస్సులు, మార్గదర్శనం ఎల్లప్పుడూ నాకు స్ఫూర్తిగా నిలుస్తాయి. హృదయపూర్వక కృతజ్ఞతలతో గుర్రం కోటేష్ పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నెకిరేకల్ నియోజకవర్గం







# తల్లిపాలే శిశువులకు అమృతం.. ప్రతి తల్లి పాలివ్వాలి

## కట్టంగూర్‌లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీ





**నల్లగొండ, ఆగష్టు 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

కట్టంగూర్ మండల కేంద్ర పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముక్కముల శ్యామల శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తల్లిపాలు శిశువుల ఆరోగ్యానికి ఎంతో శ్రేష్ఠమైనవని, ప్రతి తల్లి తప్పనిసరిగా తన బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు శారద, వార్డు సభ్యులు మైనం ఉమ, ఏనుగు సైదులు, శ్రీరామ్ సంధ్య, వీరేష్, కల్లెం నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల జోలికి వస్తే దళితుల ఆగ్రహం తప్పదు

**నల్లగొండ, ఆగష్టు 4 ( అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

మర్రిగూడెం--అద్దంకి బైపాస్ వద్ద రహదారి విస్తరణ పనుల పేరుతో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బుద్ధవనం పరిసరాల్లో ఉన్న రక్షణ కంచెను తొలగించే ప్రయత్నాన్ని స్థానిక దళిత సంఘాల నాయకులు అడ్డుకున్నారు. జై భీమ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్--బాబు జగ్జీవన్‌రామ్ అభివృద్ధి కమిటీకి సమాచారం ఇవ్వకుండా ఈ



చర్యలు చేపట్టడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు బొజ్జ వెంకన్న పిలుపు మేరకు కాంట్రాక్టు యంత్రాలను అడ్డుకుని పనులను నిలిపివేశారు. రహదారి విస్తరణ పేరిట రాజకీయ, కాంట్రాక్టు ప్రయోజనాల కోసం జాతీయ నాయకుల విగ్రహాలను తొలగించే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. కాంట్రాక్టు పనులు ఎక్కడైనా చేసుకోవచ్చుని, అయితే మహనీయుల విగ్రహాల జోలికి వస్తే యావత్ దళిత సమాజంపై దాడి చేసినట్లేనని స్పష్టం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, వారిని ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనలో జేఏసీ నాయకుడు పెరికరం జయరాజ్, కుల వివక్షత పోరాట కమిటీ జిల్లా నాయకుడు పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు బొజ్జ దేవయ్య, ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, బీసీ నాయకుడు అయితగోని జనార్ధన్ గౌడ్, యాదవ సంఘం నాయకుడు బొజ్జ మహేష్, ఎంపీటీసీ కదారి యాదయ్య, మాజీ కౌన్సిలర్ గుండు రాధిక, యుగేందర్ రెడ్డి, కార్పొరేటర్ దొడ్డి రమేష్, 15వ వార్డు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కత్తుల సహదేవ్, ప్రధాన కార్యదర్శి బొజ్జ నాగయ్య, దీపంగి యాదయ్య, మాజీ అధ్యక్షుడు జేరిపోతుల అశోక్ గౌడ్, బొజ్జ ఖతర్నాక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన అలవాట్లు విద్యార్థి భవిష్యత్తుకు , విజయాన్ని అందిస్తాయి

**తప్పులు చేసే వారిని సంస్కరించడానికే చట్టాలు.**

**మాదకద్రవ్యాల మత్తుతో జీవితం చిత్తు అవుతుంది.**

**యువత మంచిని, చెడులను గ్రహించి చెడుకు దూరంగా ఉండాలి.**

**మన సమాజం నుండి మాదకద్రవ్యాలను, గంజాయిని తరిమేయాలి.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు: 04 ( అన్వేషనేత్రం ):**

నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పోలీసు, సూర్యాపేట బ్రహ్మకుమారిస్ వారి సంయుక్త అధ్వర్యంలో పట్టణంలో 60 ఫీట్ల రోడ్డు లో గల జయ పాటశాల నందు మాదకద్రవ్యాల నిర్మూల, విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు హాజరై విద్యార్థులను, మంచి విజయాలను గురించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రధాన మంత్రి గారు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే నినాదంతో మాదకద్రవ్యాల, గంజాయి ని సమాజం నుండి వెలివేయడానికి కృత నిశ్చయంతో ఉన్నది అన్నారు. ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని వాటి సాధనకు నిరంతర కృషి, సాధన చేయాలని అన్నారు. క్రమశిక్షణ తో కూడిన అలవాట్లకు మంచి విజయాలను అందిస్తాయి అన్నారు. పేదరికం నుండి కష్టపడి చదివి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతి గా దేశానికి సేవలు అందించిన అబ్దుల్ కాలం గారి జీవిత విజయం గురించి వివరించారు. దేశ భవిష్యత్తు కోసం అవకాశాలు లేని రోజుల్లో మహానుభావులు ఎంతో కృషి చేశారు, బంగారు భవిష్యత్తు కళ్ళ ముందు ఉన్నది









టెక్నాలజీ, ఉన్నత విద్య, రవాణా లాంటి సౌకర్యాలు ఉన్నాయి మంచి మార్గాన్ని ఎంచుకుని ఎదగాలి అన్నారు. మంచి చెడులు గ్రహించి మంచి మార్గంలో నడవాలి అన్నారు, సోషల్ మీడియా కు బానిసలు కావద్దు, టెక్నాలజీనీ విద్య కోసం ఉపయోగించాలి అన్నారు. డ్రగ్స్ అనేవి యువతను నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. వీటికి దూరంగా ఉండాలి అన్నారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో నేరాలకు పాల్పడుతున్నారు, మానవ సంబంధాలను హేళన చేస్తున్నారు అన్నారు. పిల్లలు ఉన్నత స్థాయిలో ఉండాలని తలిదండ్రులు కోరుకుంటారు. బాలికలు ఆత్మ అవిశ్వాసంతో ఉండాలి అన్నారు. బాలికలను ఎవరైనా ఇబ్బంది పెడితే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి, పిర్యాదు చేయాలని అన్నారు. మహిళల, బాలల భద్రత, రక్షణలో ప్రదన్యంతో పని చేస్తున్నాము, బాధిత మహిళలకు, బాలలకు సొంత అక్కలాగా సేవలు అందించడానికి పోలీసు అక్క కార్యక్రమం ఏర్పాటు చేశాం అన్నారు. సమాజంలో ప్రస్తుతం సైబర్ మోసాలు అనేవి తీవ్ర స్థాయిలో ఉన్నాయి, అపరిచితులు ప్రజల అత్యశను ఆసరాగా చేసుకుని సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. అప్రమత్తంగా ఉండాలి అని కోరారు. పిల్లలు వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు, ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తున్నారు. పిల్లలు వాహనాలు నడపవద్దు, పాఠశాలకు, కళాశాలకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి అన్నారు.


డ్రగ్స్ గంజాయి నిర్మూలనపై విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు, సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో జిల్లా పోలీస్ కళాబృందం విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన పట్ల, క్రమశిక్షణ, విజయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్రహ్మకుమారిస్ సంస్థ నుండి హిమబిందు, పాటశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు యాదవేందర్, కనకరత్నం, షీ టీం ఎస్ఐ నీలిమ, విద్యార్థులు, బ్రహ్మకుమారిష్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాలకు చివరి అవకాశం.. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ విడుదల.

**ఆగస్టు 6 నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం..... ప్రిన్సిపాల్ రామకృష్ణ**

**జగిత్యాల టౌన్, అన్వేషనేత్రం,ఆగస్టు 4.**

2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ప్రక్రియలో చివరి విడత అయిన స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యామండలి విడుదల చేసినట్లు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్), జగిత్యాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ డా. జి. చంద్రయ్యతో కలిసి విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. కళాశాలలో ప్రస్తుతం బీఎస్సీ ఫిజికల్ సైన్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్, బీఎస్సీ హెల్త్ కేర్ (ఏఈడీపీ), బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం బీఎఫ్ఎస్ఐ, బీఏ (ఇంగ్లీష్,ఉర్దూ మీడియం) తదితర కోర్సుల్లో పరిమిత సంఖ్యలో సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ కళాశాలలో



ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అనుకూలంగా రూపొందించిన బీఎస్సీ హెల్త్ కేర్ మరియు బీఎఫ్ఎస్ఐ (ఏఈడీపీ) కోర్సుల్లో కూడా పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 6 నుంచి 11 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆగస్టు 6 నుంచి 12 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు కొనసాగుతుందని తెలిపారు. ఆగస్టు 14న సీట్ల కేటాయింపు జరగనుండగా, సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 14 నుంచి 18 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తి చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ పూర్తిచేసిన విద్యార్థులు ఆగస్టు 17, 18 తేదీల్లో ఇంటర్మీడియట్ ఒరిజినల్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ (టీసీ), ఇతర ఒరిజినల్ సర్టిఫికెట్లు, వాటి జిరాక్స్ ప్రతులతో కళాశాలకు హాజరై కాలేజ్ కన్ఫర్మేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే కాలేజ్ కన్ఫర్మేషన్ పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇంట్రా కాలేజ్ ఫేజ్--2 ద్వారా ఆగస్టు 20, 21 తేదీల్లో తమ దోస్త్ వ్యక్తిగత లాగిన్ ద్వారా కోర్సు మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చుని, ఇందుకు సంబంధించిన సీట్ల కేటాయింపు ఆగస్టు 22న జరుగుతుందని వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ ప్రవేశాలకు స్పెషల్ డ్రైవ్ ఫేజ్ చివరి అవకాశం కావడంతో ఇప్పటివరకు ప్రవేశాలు పొందని విద్యార్థులు వీలైనన్ని ఎక్కువ వెబ్ ఆప్షన్లు నమోదు చేసి ఈ అవకాశాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్, అధ్యాపకులు ప్రొ. వి. వరప్రసాద్, డా. సంగీత రాణి, జి. రామచంద్రమ్, ఎస్. మల్లికార్జున్, డా. వి. జమున, జి. నీరజ, డా. జి. శ్రీలత పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లు వెంటనే విడుదల చేయాలి - కట్టెల శివ



**నల్గొండ(ఆగస్ట్ 4 2026) లిఅన్వేషనేత్రం :-**

షెడ్యూలు కులములు అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి విజయేందిర బోయి గారికి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో ప్రత్యేక వినతి తెలుపుతూ, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు 11కోట్లునిధులు విడుదల చేయాలి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి అని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కట్టెల శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కావడం జరుగుతుంది బహుజన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణ పేద బిడ్డలు ఎంతోమంది ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 2020, 2021 సంవత్సరాల నుండి ఇప్పటివరకు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు దోహదపడాలని, ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు ఎప్పటినుండో 5000 స్కాలర్షిప్స్ ఇస్తున్నారు దానిని పదివేల రూపాయలకు ఇచ్చే విధంగా పెంచాలి ఎంబీఏ, ఎంఎస్సీ విద్యార్థులకు ఎలా అయితే పూర్తి ఫీజును చెల్లిస్తున్నారో అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఎమ్మెస్సీ ఏం కం, ఎంఏ, తదితర పీజీ కోర్సులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి. యూనివర్సిటీలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల్లో చదివి విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాఖజీూజ రాష్ట్ర కార్యదర్శి వలిగొండ శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, ఓయూ ప్రైవేటు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కోట సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.....

# స్వాగతం... సుస్వాగతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి! తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారికి ??

అమెరికాలో జరిగిన ప్రతిష్టాత్మక తెలుగు మహాసభల్లో పాల్గొని, ప్రవాస తెలుగు ప్రజలతో ఆత్మీయంగా మమేకమై, తెలంగాణ గౌరవాన్ని అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పి స్వదేశానికి తిరిగి వస్తున్న తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి గారికి హృదయపూర్వక స్వాగతం... సుస్వాగతం!

"ప్రపంచ వేదికపై తెలంగాణ ప్రతిష్ఠను చాటిన మీ ప్రయాణం స్ఫూర్తిదాయకం... మీకు ఘన స్వాగతం!"





?? స్వాగతం... సుస్వాగతం...! ??
గుడిపాటి సైదులు బాబు మిర్యాలగూడ

# రూ.3.72 కోట్లతో సూరెపల్లి--అంగడిపేట బీటీ రహదారికి శంకుస్థాపన





**నల్లగొండ/పీఏపల్లి, ఆగస్టు 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**


మండలంలోని నీలంనగర్ కూడలి వద్ద సూరెపల్లి నుంచి అంగడిపేట వరకు చిలకమర్రి, నీలంనగర్ గ్రామాల మీదుగా రూ. 3.72 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. సూరెపల్లి--అంగడిపేట రహదారి పూర్తయితే చిలకమర్రి, నీలంనగర్ గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు త్వరగా తరలించడంతో పాటు విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందే వారికి ప్రయాణ సమయం తగ్గుతుందని వివరించారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను ప్రభుత్వం ప్రాధాన్యంతో అభివృద్ధి చేస్తోందని, ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అవసరమైన చోట రహదారులు, మురుగు కాలువలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి కొత్త ఊపందుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లా పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తల పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పంపిణీ

పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్,













నకిరేకల్ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను 256 మంది లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ :- - ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించిన రూ. 23 కోట్ల విలువైన జవీ=ఖీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు.- పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. - గత పదేళ్ల పాలనలో ప్రజలకు ఎలాంటి సబ్సిడీలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందలేదని విమర్శించారు. - కడపర్తి సమీపంలో రూ. 200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపడుతున్నామని, త్వరలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. - నకిరేకల్ పట్టణంలో ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు.- నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. - బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. మొదటి విడత నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించామని,అవి నిర్మాణం పూర్తి అవుతుండగా, రెండో విడత కూడా మన నియోజకవర్గంకు 2000 ఇండ్లు మంజురు ఐనవి అవి అర్హులకు చేరే విధంగా న్యాయం చేస్తుమని పేర్కొన్నారు.



**నకిరేకల్ నియోజకవర్గం**

కేతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ గారు తన చిత్రలేఖన ప్రతిభతో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశంగారి గారి చిత్రపటాన్ని రూపొందించారుఈ చిత్రపటాన్ని ఈరోజు ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు. చిత్రపటాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం గారు శ్రీనివాస్ యాదవ్ గారి కళాత్మక నైపుణ్యాన్ని అభినందించారు. తనపై అభిమానాన్ని కళారూపంలో వ్యక్తపరచడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని శ్రీనివాస్ యాదవ్ గారిని అభినందించారు.

## కేతపల్లి మండల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి మరియు చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

కేతపల్లి మండల పీూణూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మండలానికి సంబందించిన 42 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఆడబిడ్డల







వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కల్యాణ లక్ష్మి పథకం, అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయం వేలాది నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని వారి ఇంటి ముంగిటకే చేరవేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

### ముషంపల్లి రోడ్‌లో రూ.10 లక్షలతో ఏర్పాటు చేసిన వీధిలైట్లు ప్రారంభం

### నల్లగొండ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం: మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి





**నల్లగొండ, ఆగస్టు 4 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం రాత్రి కార్పొరేషన్ పరిధిలోని 6, 7వ డివిజన్లలో ముషంపల్లి రోడ్‌లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన వీధిలైట్లను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో నల్లగొండ నగరంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగరంలోని పలు ప్రాంతాల్లో భూగర్భ మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్, మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, 6, 7వ డివిజన్ కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, దీపిక, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి కరుణాకర్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, వజ్జ రమేష్ యాదవ్, గుండగోని సాయిగౌడ్, అయితగోని స్వామిగౌడ్, పిల్లి రమేష్ యాదవ్, ఖలీల్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఆదిత్య పరాశ్రీపై వ్యాఖ్యలు..ఆర్‌టీవీ మనోజ్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు

నల్లగొండ,ఆగస్టు 4 (అన్వేషనేత్రం ప్రతినిధి ) : ఆదిత్య పరాశ్రీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆర్‌టీవీ ప్రతినిధి మనోజ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం నల్లగొండ రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ మాట్లాడుతూ, సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టేలా ఎస్సీ వర్గాల మనోభావాలను దెబ్బతీసే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పోతేపాక సాంబయ్య, నల్లగొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా నాయకుడు చినేని జాని, పార్టీ నాయకులు కొత్తపల్లి ప్రమోద్, చామకూరి మహేష్ గౌడ్, కందుకూరి సుధాకర్, చింతపల్లి వెంకన్న, పనస సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!

వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు.డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వకంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్ధంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్ క్రికెటర్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా.నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఎవర్నీ పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

# నా అటిట్యూడ్ వల్లే జట్టులో చోటు కోల్పోయా

### ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదు..

### ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు

కెరీర్ ప్రారంభంలో తన ఆట కంటే అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారని హార్దిక్ పాండ్యా తెలిపాడు. అప్పుడు తనకు ఈ విషయం తెలిసేది కాదని చెప్పుకొచ్చాడు. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. టీమిండియా తదుపరి వైట్ బాల్ సిరీస్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదని, జట్టు కోసమే ఆడానని తెలిపాడు. 'సారథ్యం విషయానికి వస్తే.. నాకు నేను ఎప్పుడూ సందేహించలేదు. ఎందుకంటే నేను ఎప్పుడు పదవులు కోసమో లేక నా మాట నెగ్గించుకోవడానికో ఆడను. నేను కెప్టెన్ కాకపోయినా జట్టులో నాయకుడిలాంటి వాడినని భావిస్తాను.

జట్టులో నాది ఒక ప్రత్యేకమైన, ప్రభావవంతమైన పాత్ర అని నాకు తెలుసు. నేను చెప్పే మాటలను జట్టులో 11 మంది ఆటగాళ్లు వింటారు.నాయకుడిగా ఉండటానికి కెప్టెనే కానవసరం లేదనేది నా నమ్మకం. ఒక ఆటగాడిగా కూడా నాయకుడిగా ఉండవచ్చు. నేను చాలా అదృష్టవంతుడిని, కృతజ్ఞుడిని అని భావిస్తున్నా. నేను కెప్టెన్సీ కోసం ఎప్పుడూ ఆడలేదు. ప్రతి క్రికెటర్ కల దేశానికి ప్రాతినిధ్యం వహించడమే. కానీ కెప్టెన్సీ అనేది ఒక అదనపు గౌరవం. అయితే ఆ సంతోషం నాకు కొద్ది నిమిషాలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత జట్టును ఎలా మెరుగుపర్చగలననే ఆలోచించాను. ఆ సమయాన్ని నేను ఆస్వాదించాను. అయితే వాటిని నేను మనసుకు తీసుకోను. ఎందుకంటే అవి ఏ క్షణంలోనైనా మనల్ని విడిచివెళ్లిపోవచ్చు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం నాకు ముఖ్యం కాదు. ఎందుకంటే అది నాకు అనవసరం. నా పనితో నేను సంతోషంగా ఉన్నానా లేదా? అన్నదే నాకు ముఖ్యం. నేను క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవడానికి ప్రధాన కారణం నా మనసును ఉత్తేజపరుచుకొని, ఆ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందడమే. కేవలం ఆటను ఆస్వాదించడానికే ప్రయత్నిస్తాను.నేను కష్టపడేది కేవలం నా కోసమే. నా సంతోషం, మనశ్శాంతి కోసమే, ఇతరుల కోసం కాదు. అంతా సవ్యంగా సాగినప్పుడు నేను విమర్శకులపై ప్రతీకారం తీర్చుకున్నానని అందరూ అనవచ్చు. కానీ అది నా ఉద్దేశం ఏ మాత్రం కాదు. నాకు నేను సంతృప్తి చెందడమే నా ఏకైక లక్ష్యం. నేను వచ్చిన నేపథ్యం. నా ప్రయాణం ఆధారంగా నేను ప్రత్యేకంగా నిలబడాల్సి వచ్చింది. నా వ్యక్తిత్వం మొదటి నుంచి పూర్తిగా భిన్నంగా ఉండేది. అందుకే నేను ఎదిగే క్రమంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను.నాకు రంగురంగుల వస్తువులు అంటే ఇష్టం.నేను ఎప్పుడూ చురుకుగా.. హాస్య భరితంగా ఉండేవాడిని. నేను సాధారణ సాంప్రదాయ క్రికెటర్లలా కాకుండా.. కాస్త భిన్నమైన వ్యక్తిని. ఇప్పుడు అది నాకు అనుకూలంగా ఉండొచ్చు. కానీ తొలినాళ్లలో నన్ను చాలా జట్టు నుంచి తొలగించారు. పరుగులు చేయనందవల్ల కాదు.. నా అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారు. అప్పుడు అటిట్యూడ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. దాని గురించి నాకేమీ అవగాహన కూడా లేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిధికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి.ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు.రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

# పెళ్ళి చుట్టూ సాగే కథతో క్రేజీ కళ్యాణం

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, నరేష్ వీకే కీలక పాత్రల్లో నటిస్తున్న ఎంటర్‌టైనర్ 'క్రేజీ కళ్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు
ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందించారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434